# గుంటూరు, విజయవాడల్లో ఆతిథ్యం

## ప్రముఖులకు 2 వేల హోటల్ గదులు

**గుంటూరు, న్యూస్‌టుడే**

యువగర్జనకు విచ్చేస్తున్న అతిథులకు భారీఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. గుంటూరు, విజయవాడలు విడిది కేంద్రాలు అవుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి రైళ్లు, బస్సుల్లో వచ్చే వారిని ఎన్టీఆర్ ప్రాంగణానికి చేర్చడానికి బస్సులు, లారీలు తదితర ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాహనాల పార్కింగుకు గుంటూరు, విజయవాడ వైపు 320 ఎకరాలు సిద్ధమైంది. ఆయా కమిటీల కన్వీనర్లయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్, పాతూరి నాగభూషణం, వాసిరెడ్డి జయరామయ్య ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట 150 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో యువగర్జన కోసం రూపుదిద్దుకుంటున్న ఎన్టీఆర్ ప్రాంగణానికి అయిదో తేదీన లక్షలాది మంది తరలి రానున్నారు. బుధవారం మధ్యాహ్నానికి నేరుగా వాహనాలు, వివిధ మార్గాల్లో చేరుకునే వారి సంగతి అటుంచితే ముందుగా వచ్చే అతిథులకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖుల కోసం గుంటూరు, విజయవాడల్లో రెండు వేల గదులను సిద్ధం చేసినట్లు ఆతిథ్య కమిటీ కన్వీనరు ఆలపాటి రాజేంద్రప్రసాద్ 'న్యూస్‌టుడే'కి తెలిపారు. తెదేపా **మిగతా 9లో**